# 18 సూర్య
www.suryaa.com

వ వసంతంలోకి ...

## రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

గురువారం 12 సెప్టెంబర్ 2024 | పేజీలు : 8


# కురుస్తున్న వికారాబాద్ కలెక్టరేట్

★కురుస్తున్న కలెక్టరేట్‌లోని 2వ అంతస్తులోని స్లాబ్..
★కురుస్తున్న నీటి కోసం డబ్బా ఏర్పాటు చేసిన అధికారులు
★కలెక్టరేట్‌లో సక్రమంగా పనిచేయని లిఫ్ట్
★కలెక్టరేట్‌లో ఏటిఎం లేక తీవ్ర ఇబ్బందులు
★చిన్న చిన్న సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వైనం





వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 11) : గత రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన జిల్లా సమీకృత జిల్లా అధికారుల సముదాయ భవనం (జిల్లా కలెక్టర్ కార్యాలయం)లో ఇటీవల కురిసిన వర్షాలకు 2వ అంతస్తులోని స్లాబ్ ఉరుస్తుంది. దీంతో అక్కడ పాల్ సీలింగ్ తొలగించారు. ఉరుస్తున్న ప్రాంతంలో ప్లాస్టిక్ డబ్బా ఉంచారు. మిగతా 3లో

## తెలంగాణ పోలీసు అకాడమీలో

# పాసింగ్ ఔట్ పరేడ్

### – ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి





గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 11) : రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి తెలంగాణ పోలీసు అకాడమీలో ట్రైనీ సబ్ ఇన్‌స్పెక్టర్ల శిక్షణ పూర్తయ్యింది. అకాడమీలో 145 మంది పోలీసులతో సహా 547 మంది ఎస్సైలు పాసింగ్ అవుట్ పరేడ్‌కు హాజరయ్యారు. ఈ పరేడ్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎస్సైలు వారి అంకిత భావం, కృషికి క్యాడెట్లను అభినందించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను పరిరక్షించడం ప్రాముఖ్యను ఆయన నొక్కి చెప్పారు. కొత్తగా చేరిన అధికారులను సమగ్రత, అంకిత భావంతో ప్రజలకు సేవలు చేయాలని ప్రోత్సహించారు. తెలంగాణ అంతటా శాంతి భద్రతల పరిరక్షణ బాధ్యతలను చేపట్టేందుకు సంసిద్ధతను సూచిస్తూ వారి కఠోర శిక్షణ సమయంలో క్యాడెట్‌లు పొందిన క్రమ శిక్షణ, నైపుణ్యాలను కవాతు రూపంలో ప్రదర్శించారు. ఈ మేరకు పలు విభాగాలలో ట్రైనీలు పలు కప్‌లు, ట్రోఫీలను గెలుపొందిన వారికి సీఎం చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మెన్ ఆర్.గురునాథ్‌రెడ్డి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు డాక్టర్ జితేందర్, అకాడ మీ డైరెక్టర్ అభిలాష బిస్త్, హోం ప్రత్యేక కార్యదర్శి రవిగుప్త, డీజీపీ ఇంటెలిజెన్స్ శివధర్‌రెడ్డి, హైదరా బాద్ కమిషనర్ సీవీ ఆనంద్, కే.శ్రీనివాస్‌రెడ్డి, ఇతర సీని యర్ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలి

- వక్ఫ్ భూముల సమస్య ప్రజలను వేదిస్తుంది
- గత సర్కారు హయాంలో దళితులకు తీవ్ర అన్యాయం జరిగింది
- ఎస్ఎన్డీపీ పనులకు తగిన నిధులు మంజూరు చేయాలి
- లోతట్టు ప్రాంతాల ప్రజలను ఆదుకోవాలి
- సిఎం రేవంత్ రెడ్డిని కలిసి వినతులు అందించిన జంట కార్పొరేషన్ల మేయర్లు





మేడిపల్లి,మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 11)ః బోడుప్పల్, పీర్జాదిగూడ జంట కార్పొరేషన్ల ప్రజలను తీవ్రంగా వేదిస్తున్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలసి విజ్ఞప్తి చేశారు. మిగతా 3లో

### ఇంటింటి సర్వే నిర్వహించి

# ఓటర్ల జాబితాను సిద్ధం చేయండి

★ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11)ః ఇంటి ఇంటి సర్వే నిర్వహించి ఓటర్ల జాబితాను సవరించి నియోజకవర్గాల వారిగా నివేదికలు సమర్పించాలని ఈ ఆర్ఓలను, ఎఈఆర్ఓలను మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం ఆదేశించారు. బుధవారం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లోని విసి హాల్ లో ఈ ఆర్ఓలతో, ఎఈఆర్ఓలతో జిల్లా అదనపు కలెక్టరు డి. విజయేందర్ రెడ్డి తో కలిసి కలెక్టర్ గౌతం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... ఓటర్ల జాబితను ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని తెలిపారు. డెత్ కేసులు, షిఫ్టెడ్ కేసులు ఏమైనా ఉంటే భారతీయ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. ఒకే ఓటర్ పేరు రెండు సార్లు నమోదు అయితే ఓటర్ దగ్గర ఉన్న ఓటర్ ఐడి కార్డు ను పరిశీలించి అదనంగా ఉన్న ఐడి కార్డును తొలగించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ





కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 11): అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అంద జేశారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి చేతుల మీదుగా 71 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈసందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ.... వేలాది మంది పేద మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూతను అందించడం జరుగుతుందని తెలిపారు.అర్హత గల లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తాహసీల్దార్, గోపాల్, ఎంపీడివో సరిత, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు సురసాని సురేందర్‌రెడ్డి,గంగాపురం లక్ష్మీనర్సింహరెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మన్నే జయేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు రామకృష్ణారెడ్డి, గోపాల్‌రెడ్డి, యాలల శ్రీనివాస్, భూపాల్‌రెడ్డి, జ్యోతి చంద్రశేఖర్, మాజీ ఎంపిటీసీలు రాజశేఖర్‌రెడ్డి, రాములు,సురేష్, ఇందిరా దేవేందర్,లలితకుమార్, ఆర్.ప్రభాకర్‌రెడ్డి, అనేగౌని దామోదర్ గౌడ్, పొట్టి ఆనంద్, సామ ప్రకాష్‌రెడ్డి, దేశం కృష్ణారెడ్డి, బర్కం వెంకటేష్, తాళ్ల కార్తిక్,బొక్క దీక్షిత్‌రెడ్డి, ప్రశాంత్ చారీ, నర్సింహ, మహిపాల్‌రెడ్డి, జయమ్మరాజు, హన్మంత్‌రెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు. కేంద్ర ఆరోగ్యశాఖ పెండింగ్‌లో ఉన్న మహేశ్వరం మెడికల్ కళాశాలకు అనుమతి ఇవ్వడంతో మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో 176 కోట్లతో ఆసుపత్రికి శకుస్థాన చేసి డబ్బులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే గుర్తు చేశారు. మహేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రిలో 50 పడకలు, జల్‌పల్లిలో 30 పడకల ఆసుపత్రులను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# డ్రగ్స్ ఫ్రీ నగరమే లక్ష్యంగా నిఘా వ్యవస్థ పని చేస్తుంది : సీఐ పవన్ కుమార్ రెడ్డి




మొయినాబాద్ ,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11)తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని సీఐ పవన్ కుమార్ రెడ్డి అన్నారు మొయినాబాద్ పోలీస్ స్టేషన్ లో పోలీస్ దుస్తులతో వినాయకుడు ఫోటో ఉన్నటువంటి యాంటీ నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో వాల్ పోస్టర్ ను బుధవారం ఆయన ఆవిష్కరించారు ఈ సందర్భంగా సీ ఐ పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యాంటీ నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో పాత్ర ఇటీవల కాలంలో ప్రాధాన్యత సంతరించుకుందని ఆయన పేర్కొన్నారు ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో నార్కోటిక్స్ డ్రగ్స్ సరఫరా నియంత్రణ చేయడానికి డ్రగ్స్ మూలాన్ని తగ్గించడానికి డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాలు పోలీస్ శాఖ తరపున అనేకం నిర్వహిస్తున్నారు. వినాయక నవరాత్రులు ఉండడంతో వినాయక మండపాల వద్ద యువత పెద్ద ఎత్తున ఉంటారని వారికి అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర పోలీస్ శాఖ ఆదేశాలతో అందులో భాగంగానే పోలీస్ దుస్తులతో ఉన్న వినాయకుడి ఫోటోతో యువతకు ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ వాల్ పోస్టర్ ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు మొయినాబాద్ మండల్ హైదరాబాద్ నగరానికి అతి చేరువలో ఉండడంతో ఇక్కడ ఫామ్హౌస్ లు అధికంగా ఉండడంతో హైదరాబాద్ నగరానికి చెందిన అనేకమంది వివిధ రకాల వ్యక్తులు ఈ ప్రాంతానికి వచ్చి వెళ్తుంటారు కాబట్టి వారి ప్రభావం ఇక్కడ యువత మీద ఉండొద్దని ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు యువత చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా సత్ప్రవర్తన కలిగి ఉన్నప్పుడే డ్రగ్స్ ఫ్రీ రాష్ట్రం సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు

# గణనాధుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

## ★శ్రీరామ కాలనీలో వినాయకులను దర్శించుకున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, అందేలా శ్రీరాములు

జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11):గణనాధుని ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కోరుకున్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో పలు మండపాలలో ప్రతిష్టించిన వినాయకులను బుధవారం చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందేలా శ్రీరాములు యాదవ్ తో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వినాయకున్ని వేడుకున్నారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు మర్యాదలతో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. అనంతరం యువ యూత్ ఫ్రెండ్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎంపీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ బిజెపి నాయకులు కపిల్ గౌడ్, 17వ వార్డు



కౌన్సిలర్ ప్రశాంతి శ్రీధర్ గౌడ్, మనోజ్ కుమార్, శాంత్ కుమార్, సంతోష్, బిజెపి, బిజెవైఎం నాయకులు పాల్గొన్నారు.

# లీఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో యాచారం భూమి పైలెట్



యాచారం మేజర్ న్యూస్( సెప్టెంబర్ 11) :లీఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో యాచారం మండలంలో భూమి సమస్యల పరిష్కారానికి పైలెట్ కార్యక్రమాన్ని యాచారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. బుధవారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా... మొదటి దశలో ప్రతి గ్రామంలో భూ న్యాయ శిబిరం నిర్వహించి, భూమి సమస్యల ను గుర్తించారు. రెండవ దశలో సమస్యలు ఉన్న వ్యక్తి దగ్గర ఉన్న పత్రాలు, రెవెన్యూ రికార్డులు పరిశీలించి నివేదిక రూపొందించారు. ఈ మండలము లోని పది గ్రామాలలో 2114 మందికి 4465 సర్వే సబ్ డివిజన్ లకు సంబంధించి భూమి సమస్యలు గుర్తించారు. రాబోయే రోజులలో ఈ పైలెట్ మూడవ దశలో భాగంగా

- **ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత రెడ్డికి నివేదిక అందజేత**
- **రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసం కృషి**
- **వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి హామీ**

సమస్యల పరిష్కారం కోసం రెవిన్యూ శాఖకు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. రెవిన్యూ సమస్యల పూర్తి వివరాలతో కూడిన నివేదికను, యాచారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో వ్యవసాయ కమీషన్ ఛైర్మెన్ శ్రీ కోదండ రెడ్డి సమక్షంలో లీఫ్స్ సంస్థ అధ్యక్షులు భూమి సునీల్ రెవెన్యూ డివిజనల్ అధికారికి అందజేశారు. భూ సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కోదండ రెడ్డి రైతులతో సమీక్షించారు. ధరణి వల్లనే రైతులకు చాలా నష్టం జరిగిందన్నారు. ధరణి స్థానంలో భూమాత పేరుతో రైతులకు న్యాయం జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులు బాధపడద్దని రెవెన్యూ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లీఫ్స్ ఉపాధ్యక్షులు జీవన్, లీఫ్స్ న్యాయవాదులు మల్లేష్, అభిలాష్, సందీప్, రవి, యాచారం తహసీల్దార్ అయ్యప్ప, ఆర్ ఐ రామకృష్ణ, మురళి, సీనియర్ అసిస్టెంట్లు సుర్జిత్, బాలాజీ, జంగయ్య, సలహాదారు కరుణాకర్ రెడ్డి, మండల రైతులు, ఉప్పల్ భాస్కర్, రెడ్డి వెంకట్ రెడ్డి, రైతు నాయకులు పాల్గొన్నారు

# ఫార్మాసిటీ మాకొద్దు మేడిపల్లిలో నల్ల బ్యాడ్జీలతో నిరసన

యాచారం మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 11): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రీన్ ఫార్మసిటీ ఉంటుందని ప్రకటన చేయడంతో ఫార్మా రైతులు వ్యతిరేకిస్తున్నారు. బుధవారం మండల పరిధిలో మేడిపల్లిలో నల్ల బ్యాడ్జీలతో ఫార్మా రైతులందరూ నిరసన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం రైతులను మభ్యపెట్టి మోసం చేసిందన్నారు. ఫార్మా రైతులు గత ప్రభుత్వంలో ఫార్మసిటి మాకొద్దని అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి సీతక్క, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, కోదండ రెడ్డి ఫార్మసిటిని రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులకు ఇచ్చిన హామీని కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మాది పేదల ప్రభుత్వమని, ప్రజా పాలన పేరుతో మోసపూరితమైన మాటలు ప్రకటించడం చాలా దుర్మార్గమన్నారు. రైతులను మోసం చేసిన ప్రభుత్వాలు కాలగర్భంలో కలిసిపోయిన చరిత్ర ఉందని గుర్తు చేశారు. రైతులు ఉన్న భూములను ఆన్లైన్లో ఎక్కించి రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన మాటను



మార్చుకోకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సామా నిరంజన్, మైపాల్ రెడ్డి, బొడ్డు సందీప్ రెడ్డి ,అచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వర్షానికి దెబ్బతిన్న రోడ్డు మరమ్మత్తును చేపట్టాలి

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ శ్రీను నాయక్



కేశంపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11): మండల పరిధిలోని గ్రామాల రహదారులు వర్షం తాకిడికి పాడైన రోడ్డు మరుమత్తులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మరియు సిఐటియు ఆధ్వర్యంలో కేశంపేట మండల తాసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ శ్రీను నాయక్ సిఐటియు మండల కన్వీనర్ బేరి శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... మొన్నటి వరకు కురిసిన వర్షాలకు కూలిన ఇండ్ల బాధితులకు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో అనేక గ్రామాలలో ఇండ్లు కూలిపోయాయని కాబట్టి ప్రభుత్వం అధికారులు తక్షణమే స్పందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని అట్టి కుటుంబాల అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .అదేవిధంగా గ్రామాల్లో అంటూ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున వాటి నివారణకు తాత్కాలిక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని కోరారు. మరియు వర్షాల తాకిడికి దెబ్బ తిన్నా రహదారులకు మరమ్మతులు చేపట్టాలని గండ్లు పడిన కట్టలు తెగిన చెరువులతోపాటు భారీ వర్షాల కారణంగా నష్టపోయిన పంటలను అంచనా వేసి నష్టపరిహారం అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎస్ మచందర్. జే మహేష్. పి మహేష్. ఆంజనేయులు గౌడ్ మహేష్ పాల్గొన్నారు.

# విద్యాశాఖ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, విద్యార్థిని, విద్యార్థులకు క్రీడల ఉత్సవాలు

## ఎంపీ డీ ఓ రవిచంద్ర కుమార్ రెడ్డి, ఎంఈఓ మనోహర్



కేశంపేట్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11): విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తరపున విద్యార్థులకు క్రీడలు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీ డీ ఓ రవిచంద్ర కుమార్ రెడ్డి, ఎంఈఓ మనోహర్ తెలిపారు. మండల పరిధిలోని ప్రభుత్వ, మరియు గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు ,జోనల్ స్థాయి లో కబడ్డీ, కోకో ,వాలీబాల్, క్రీడలు, కేశంపేట్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో క్రీడలు ప్రారంభించారు. ఇందులో గెలుపొందిన క్రీడాకారులు షాద్ నగర్ లో జోనల్ స్థాయి క్రీడలలో పాల్గొని మొదటి బహుమతి రెండవ బహుమతి గెలుపొందిన వారికి ప్రభుత్వం మెడల్స్, (పథకాలు) సర్టిఫికెట్స్, మొదటి బహుమతి మెడల్స్ సర్టిఫికెట్స్, కప్, రెండవ బహుమతి మెడల్స్ సర్టిఫికెట్స్ అందజేస్తారని తెలిపారు. ఈ క్రీడల ప్రారంభోత్సవ, కార్యక్రమంలో ఎంపీడీఓ రవిచంద్ర కుమార్ రెడ్డి, ఎంఈఓ మనోహర్, కొత్తపేట్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ( నోడల్ ఆఫీసర్) చంద్రశేఖర్, జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విద్యావతి, జి రామకృష్ణ (సి ఆర్ పి), పిటి భాగ్యలక్ష్మి ,గౌరీ, యాదయ్య, స్కూల్ గేమ్ సెక్రెటరీ ఆనంద్ బాబు, కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# కురుస్తున్న వికారాబాద్ కలెక్టరేట్

*మొదటిపేజీ తరువాయి...*
కలెక్టర్ కార్యాలయంలోని భవనం రెండో అంతస్తులో జిల్లా ఎస్సి కార్పొరేషన్ కార్యాలయం ఎదురుగా స్లాబ్ ఉరుస్తుంది.కోట్ల రూపాయలు వెచ్చించి అన్ని హంగులతో నిర్మించిన కలెక్టర్ కార్యాలయంలోని స్లాబ్ సుమారు రెండెళ్లకే ఉరవడంతో కలెక్టర్ కార్యాయానికి వచ్చిన ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. అదేవిధంగా కలెక్టర్ ఛాంబర్ ఎదురుగా ఉన్న లిఫ్ట్ పని చేయడం లేదు. దీంతో మొదటి, రెండవ అంతస్తులో ఉన్న కార్యాలయాలకు వెళ్ల డానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే వృద్ధులు, అక్కడ పని చేసే అధిక వయస్సు ఉన్న ఉద్యోగస్తులు ఇబ్బంది పడుతున్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఎస్బిఐ బ్యాంకు ఉన్న ఎటిఎం సెంటర్ లేకపోవడం వలన కూడా ఉద్యోగస్తులు, అక్కడికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు కూడా ఇబ్బంది పడుతున్నారు. ఇలా చిన్న, చిన్న సమస్యలు అనేకం ఉన్నాయి. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ స్పందించి కలెక్టర్ కార్యాలయంలో సమస్యలను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

# ఉల్లాసంగా,ఉత్సాహంగా 'వికాస్' వినాయకుడి నిమజ్జనం



చెరువులో నిమజ్జనం చేస్తున్న వికాస్ కళాశాల వినాయకుడు.

వికారాబాద్,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 11)ఃవికాస్ జూనియర్ కళాశాలలో ఐదు రోజుల పాటు పూజలందుకున్న గణనాథుడి నిమజ్జనం బుధవారం నాడు విద్యార్థుల ఆట పాటల మధ్య ఉల్లాసంగా, ఉత్సాహంగా జరిగింది.ఈ సంధర్భంగా కళాశాల ఆవరణలో ఐదు రోజుల పాటు ఘనంగా పూజలు చేసి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ఉట్టి కొట్టె కార్యక్రమం విద్యార్థుల డ్యాన్సులు, కేరింతల మధ్య కొనసాగింది. కళాశాల నుండి బయలుదేరిన నిమజ్జన ర్యాలీ రామయ్యగూడా రోడ్డు ద్వారా మున్నూరు సోమారం చెరువు వరకు కొనసాగింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్,అధ్యాపకులు ప్రభాకర్ రెడ్డి,రాంచందర్,కృష్ణ, రమేశ్, శ్రీనివాస్, ఉమారాణి, వరలక్ష్మి, వనిత, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన సదానందం



బాధ్యతలు స్వీకరిస్తున్న సదానందం.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(సెప్టెంబర్ 11)ఃజిల్లా నూతన పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారిగా సదానందం బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతులకు మెరుగైన సేవలు అందించి వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని తెలిపారు. ఆయన పదోన్నతిలో భాగంగా డిప్యూటీ డైరెక్టర్‌గా జిల్లాకు వచ్చారు.ఈసందర్భంగా ఆయనకు సిబ్బంది స్వాగతం పలికి,శుభాకాంక్షలు తెలిపారు.

# కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి గణపతికి పూజలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కలెక్టరేట్ ఆవరణలో, ప్రతిష్టించిన వినాయకుడికి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి బుదవారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... కలెక్టరేట్లో వినాయకుడిని ప్రతిష్టించడం ఎంతో సంతోషకరమన్నారు. జిల్లాలోని ప్రజలు, అధికారులు ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ పూజ కార్యక్రమంలో కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొని వినాయకుడి పులిహోర, ప్రసాదాలు స్వీకరించారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలి

**మొదటిపేజీ తరువాయి...** ఈ మేరకు టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ శాసన సభ్యుడు మలిపెద్ది సుదీర్ రెడ్డి నేతృత్వంలో, మేయర్లు అజయ్ యాదవ్, అమర్ సింగ్‌లు ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో బుధవారం సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు మేయర్లు వేర్వేరు వినతిపత్రాలు అందజేస్తూ బోడుప్పల్లో ప్రధానమైన వక్ఫ్ భూముల సమస్య ఏడు వేల కుటుంబాలను తీవ్రంగా వేదిస్తోందని, ఈ భూముల్లో రిజిస్ట్రేషన్లు కొన్నేళ్ళ నుంచి నిలిపివేయడంతో క్రయ విక్రయాలు నిలిచిపోయాయని మేయర్ అజయ్ యాదవ్ ఆందోళన వెలిబుచ్చారు. వేల కుటుంబాలు ఈ సమస్యతో సతమతమవుతున్నాయని, దీనిని ప్రత్యేకంగా పరిగణించి బాధితులకు తగు న్యాయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. అదే విదంగా నగరంలోని సర్వే నంబరు -63లో గత సర్కార్ దళితులకు తీవ్ర అన్యాయం చేసిందని, ఆ భూమి అసైన్డ్లులకు సముచిత రీతిలో న్యాయం జరిగి ప్రయోజనం కలిగేలా చూడాలని కోరారు. పీర్జాదిగూడ మేయర్ అందజేసిన వినతిపత్రంలో పీర్జాదిగూడలో ఎస్ఎన్డీపీ ద్వారా చేపట్టిన స్ట్రామ్ వాటర్ డ్రైన్ లైన్ పనులకు నిధులు మంజూరీ చేసి వరద ముంపు సమస్య తప్పించాలని, ఇతర అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు ఇవ్వాలని నగర మేయర్ అమర్ సింగ్ సీఎంను అభ్యర్థించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తమవిజ్ఞప్తులను ఆలకించి సమస్యలపై వీలైనంత త్వరితంగా న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చినట్లు మేయర్లు విలేకరులతో వెల్లడించారు. సీఎంను కలిసిన వారిలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీమేడ్చల్-మల్కాజిగిరి జిల్లాఅధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# బైకు అదుపుతప్పి వ్యక్తికి గాయాలు



గాయాల పాలైన వ్యక్తి.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11)ః ప్రవమాధవశాత్తు అదుపుతప్పి బైక్ పైనుండి పడి వ్యక్తికి తీవ్రగాయాలైన ఘటన కుల్కచర్ల మండల పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చౌదరిగూడెం మండలం ఘణపూర్ తాండకు చెందిన సంతోష్ బుధవారం వ్యక్తిగత పనుల మీద కుల్కచర్లకు వచ్చి తిరుగుప్రయాణామైయ్యాడు. ఈ క్రమంలో పటేల్ చెరువు తాండ గేటు దగ్గర ప్రమాధవశాత్తు రోడ్డు మలుపు వద్ద అదుపుతప్పి బైక్ పైనుండి పడి తలకు తీవ్రగాయాలైయ్యాయి. గమనించిన చుట్టుప్రక్కల రైతులు 108ను సంప్రదించగా అందుబాటులో లేకపోవడంతో ఆటోలో పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# మాన్యువల్ స్కావెంజర్లు ఉంటే ఫిర్యాదు చేయండి

## ● డీపీఓ కొండా వెంకయ్య

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11)ః మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో మానవ విసర్జక వ్యర్థాలను చేతితో శుభ్రపరచే (మాన్యువల్ స్కావెంజర్లు) ఉంటే తమకు ఫిర్యాదు చేయాలని మేడ్చల్ జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య తెలిపారు. జిల్లా ఉపాధిని నిషేధింపు పునరావాస చట్టం- 2013 సంబంధించి, ఇప్పటికే ఉన్న మరుగుదొడ్లు,మానవ విసర్జక వ్యర్థాలను చేతితో శుభ్రపరచే కార్మికుల (మాన్యువల్ స్కావెంజర్లు) సర్వేను జిల్లా పంచాయతీ అధికారి, జిహెచ్ఎంసి పరిధిలోని డిప్యూటీ కమిషనర్లు, మున్సిపల్ కమిషనర్లు నిర్వహించిన నివేదిక ద్వారా మేడ్చెల్ జిల్లాలో ఎలాంటి మానవ విసర్జక వ్యర్థాలను చేతితో శుభ్రపరచే కార్మికులు (మాన్యువల్ స్కావెంజర్లు) లేరని నిర్ధారించడం జరిగిందన్నారు. ఎవరికైనా అభ్యంతరాలు,సలహాలు ఉంటే (15) రోజులలో జిల్లా కలెక్టర్, మేడ్చల్ మల్కాజిగిరి కార్యాలయం నందు తెలియపరిచినచో వాటిని పరిశీలించి పరిగణలోకి తీసుకుంటామని జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య తెలిపారు.

# తాండూరులో అంబరాన్నంటిన వినాయక నిమజ్జనోత్సవం

తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 11)ః తాండూరు మండల పరిధిలోని కరణ్ కోట్ అల్లాపూర్, గౌతాపూర్, చంద్రవంచా చిట్టి ఘనపూర్ కోత్లాపూర్ మల్కాపూర్ గ్రామాలలోఐదు రోజులపాటు ఘనమైన పూజలందు కున్న గౌరీ సుతుడికి బుధవారం తాండూరు మండలాల ప్రజలు ఘనంగా వీడ్కో లు పలికారు. రంగురంగుల కాగితాలు, పూలు, విద్యుద్దీపాలతో అలంకరించిన వాహనాల్లో వినాయక విగ్రహాలను ఉంచి ఊరూరా కనులపండువగా శోభాయాత్రలు నిర్వహించారు. దారి పొడవునా భజనలు, నృత్యాల హోరుతో గణపయ్యకు భక్తులు నీరాజనం పలికారు. జై గణేశా జైజై గణేశా.. అంటూ భక్తులు, యువతీ యువకుల నినాదాలు మిన్నంటాయి. తీన్‌మార్ డ్యాన్సులు, ప్రత్యేక డోల్, బ్యాండ్, అతివల కోలాటం, చిన్నారుల కేరింతల మధ్య గణనాథుల ను వాగులు, చెరువులు భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమ్ము గోపాల్ రెడ్డికి మాతృ వియోగం

## ● నివాళులర్పించిన ఎమ్మెల్యే బిఎంఆర్, ఎమ్మెల్సీ పిఎంఆర్, మాజీ ఎమ్మెల్యే పిఆర్ఆర్



నివాళులర్పిస్తున్న దృశ్యం.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 11)ఃపెద్దేముల్ మండల పరిధిలోని మారేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము గోపాల్ రెడ్డి తల్లి లక్ష్మమ్మ స్వర్గస్తుల య్యారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, తాండూ రు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలె ట్ రోహిత్ రెడ్డి లు లక్ష్మమ్మ పార్థివ దేహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిదంగా గోపాల్ రెడ్డి కుటుంబానికి మనోధైర్యం చెప్పారు. వీరి వెంట డీసీసీబీ వైస్ చైర్మన్ రవి గౌడ్, కోట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, వైస్ చైర్మన్ నారాయణ్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ దారా సింగ్, ఉప్పరి మల్లేశం డి వై నర్సిములు, కోహీర్ రవి,సాయిపూర్ నర్సిములు, అంజిల్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, మధు సుధన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# 'ఏక్ పేడ్ మాకే నామ్'



పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న విద్యార్థులు

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 11): 'ఏక్ పేడ్ మాకే నామ్' కార్యక్రమంలో భాగంగా బుధవారం కొడంగల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు శ్యామలమ్మ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తమ తల్లి పేరు మీద ఓ మొక్క నాటి సంరక్షించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీవాణి, డ్రాయింగ్ మాస్టర్ తిరుమలేశ్, పీడీ సుధాకర్, జూనియర్ అసిస్టెంట్ వెంకటాచలం తదితరులు పాల్గొన్నారు.

# నేడు కుల్కచర్లలో ఆర్ఎస్ఎస్ సంఘ సమావేశం

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11)ః
నేడు గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలో రాష్ట్రీయ్ స్వయం సేవక్ సంఘ్ నగర సాంఘిక్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు కుల్కచర్ల మండల ఆర్ఎస్ఎస్ ఖండ కార్య వ్యవహారక్ కంకంటి ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం సాయంత్రం మండల కేంద్రంలోని వివేకనంద కళశాలలో ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని హిందూబంధువులందరూ తప్పనిసరిగా హజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

# విద్యార్థులకు నైపుణ్యత పెంచేందుకు ఈ బూట్ క్యాంప్



శంషాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 11) : శంషాబాద్ మండల పరిధిలోని వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాలలో పాఠశాల విద్యాశాఖ-అక్షరాస్యత-విద్యాశాఖ ఇన్నొవేషన్ ఆద్వర్యంలో సెప్టెంబర్ 11,12 తీరీకుల్లో బూట్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని కేంద్ర ఫైనాన్స్ బ్యూరో రైరెక్టర్ గుజ్జు మనుశ్రీ, ఏపీఎస్‌డీ రాజీవ్, పాఠశాల విద్యాశాఖ తెలంగాణ అధికారి వెంకట నర్సమ్మ, పాఠశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ సంపత్‌రావ్, రాష్ట్ర ప్రణాళిక కోఆర్డినేటర్ జేవీఆర్ రవీంద్ర వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ తదితరులు ప్రారంబించారు. ఈ సందర్భంగా గుజ్జు మనుశ్రీ మాట్లాడుతు... పాఠశాల విద్యార్థులలో ఆలోచనా పదును పెడుతు నైపుణ్యం పెంపొందించే విధంగా ఈ బూట్ క్యాంపు ఉపయోగపడుతుందన్నారు. పాఠశాల విద్యార్థులకు భారత ప్రభూత్వం అందిస్తున్న అనేక ప్రోత్సాహకాలను విద్యార్థులోకి తీసుకెళేలదుకు తోడ్పడుతుందన్నారు. తెలంగాణ రాష్ట ప్రభూత్వం అటల్ టింకరింగ్ ల్యాబ్ తరహాలో ఐడియా ల్యాబ్‌లు ఏర్పటు చేయులకు సహకరిస్తుదని శ్రీ.పి.రాజీవ్ అన్నారు. ఈ రెండు రోజులపాటు ల్యాబ్ క్యాంపు నందు విద్యార్థులు నేర్చుకున్న విషయాలను పాఠశాలకు వెళి ఇతర విద్యార్థులతో చర్చించాలన్నారు. రాష్ట్ర పాఠశాల విధ్య జాయింట్ డైరెక్టర్ వెంకట నర్సమ్మ మాట్లాడుతు సాంప్రదాయ విధ్యను డిజిటల్ విధ్యగా మార్చుటకు పీఎం శ్రీ స్కూల్ మెరుగ్గా పనిచేస్తున్నారు. విద్యార్థులు సమస్యలు గుర్తించి వాటిని నివృత్తి చేసుకునేందుకు ఆవిష్కరణలు చేసేవిదంగా ముందకు సాగాలన్నారు. భారత సాంకేతిక విధ్యామండలి అసిసెంట్ ఇన్నోవేశన్ డైరెక్టర్ డా: ఎలంగోవన్ కరియప్పన్ మాట్లాడుతు... విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేసేందుకు 29 జూలై 2025న నిర్వహించే స్కూల్ ఇన్నొవేషన్ మారతాన్‌లో అందరు పాల్గొనాలని అన్నారు. ఇక్కడ విద్యార్థుల సృనాత్మకతను బట్టి 1.5లక్షల బహుమతి అభిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో నోడల్ సెంటర్ ఏపీఓసీ డా:జె.కిష్ణ చైతన్య, నోడల్ సెంటర్ కోఆర్డినేటర్ డా:ఎస్.రాజేందర్,శ్రీజే సాయి, సుధీర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగునికి మూడు చక్రాల వాహనం అందజేత



కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 11): కందుకూరు మండలం పులిమామిడి గ్రామానికి చెందిన భట్టు యాదయ్యకు రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లను కోల్పోయాడు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి సహకారంలో మూడు చక్రాల చార్జింగ్ వాహనాన్ని అందించారు. ఎమ్మెల్యే సబితారెడ్డికి బుధవారం మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు అనేగౌని దామోదర్‌గౌడ్ ద్వారా లబ్దిదారుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో వినాయకుని ప్రత్యేక పూజలు

### మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి



కొందుర్గు, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 11) : భక్తి శ్రద్దలతో కొందుర్గు ఉమామహేశ్వర మండపం దగ్గర గణపయ్యకు మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. బుదవారం గణపతి హోమమ్ పూజ కార్యక్రమంలో పాల్గోని అనంతరం ఆయన మాట్లాడుతూ... గణనాథుని నవరాత్రులు భక్తి శ్రద్దలతో ప్రజలు పూజ కార్యక్రమంలో పాల్గోని ప్రత్యేక భజనలు చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు దైవచింతన కలిగి ఉండాలని అన్నారు. కొలువు దీరిన గణనాథులను దర్శించుకుని మాజీ వైస్ఎంపిపి రాజేష్ పటేల్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీదర్‌రెడ్డి రాయకృష్ణ, జగదీశ్వర్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, చందు, లింగం, ప్రశాంత్, శ్రీనివాస్, యాదగిరి, తేజ, శ్రీకాంత్, సాయి, తదితరులు పాల్గోన్నారు.

## ఎక్కడ లేని విధంగా అంబేడ్కర్ భవన నిర్మాణం - బీజేఎంసీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 11) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఎక్కడ లేని విధంగా హైదర్‌షాకోట్ అంబేడ్కర్ భవనాన్ని నిర్మిస్తున్నామని కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం హైదర్‌షాకోట్ అంబేడ్కర్ భవన నిర్మాణ పనులను డిప్యూటీ మేయర్ పనులను పరిశీలించారు.ఈ మేరకు నిర్మాణం చేపడుతున్న కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూ.1.5 కోట్లతో కార్పోరేషన్ నిధుల నుంచి ఆధునిక హంగులతో నిర్మాణ పనులను చేపడుతున్నామన్నారు. త్వరలోనే నిర్మాణ పనులు పూర్తి అవుతాయని అన్నారు. అంబేడ్కర్ భవనంలో స్థానికుల అవసరాలకు వినియోగించుకునేందుకు దీంతో పాటు కల్యాణ మండపం, వంటగది, మరుగుదొడ్లను ఏర్పాటుచేస్తున్నామన్నారు. ఈ భవనం స్థానికులకు ఎంతోఉపయోగపడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో సందీప్ ముదిరాజ్, రాములు, శ్రీకాంత్, మురళి, సుజిత్, బాబీ, పీట్, నర్సింహ్మ, వై.ప్రసాద్, వెంకట్ రమణ, సురేందర్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యావాలేంటీర్ టీచర్‌కు వేతనం అందజేసిన మాజీ వైస్ ఎంపిపి



కొందుర్గు, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 11 ) : మండల కేంద్రంలో దళితవాడ ప్రాథమిక పాఠశాలలో విద్యావాలేంటర్ టీచర్‌గా పనిచేస్తున్న కవితకు వేతనం బుదవారం వైస్ఎంపిపి రాజేష్ పటేల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థుల కోసం కృషి చేస్తానని అన్నారు. చిన్నారులు చక్కటి చదువులు చదువుకుని పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకరావాలని అన్నారు. పేద విద్యార్థుల కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను బోధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు టీచర్ ఆంజనేయులు యువకులు పాల్గోన్నారు.

## తుల్జా భవానీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఘనంగా గణనాథుని వేడుకలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 11) : తుల్జా భవానీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఘనంగా గణనాథుని వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. కాగా ఐదు రోజులు పూర్తి చేస్తున్న గణనాథున్ని నిమజ్జనం వేడుకను పురస్కరించుకొని లడ్డూ వేలాన్ని నిర్వహించారు. మొదటి లడ్డును రూ.40,516 లకు కరెంట్ ఆఫీసు యాక్ స్వామి దక్కించుకున్నారు. రెండవ లడ్డు రూ.11,516 లకు సుధాకర్ కైవసం చేసుకున్నారు. కలుషం శేష వస్త్రం వేలంపాటలో రూ.13,500 లకు బలవంత్ రావు కైవసం చేసుకున్నారు. తదనంతరం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడి చైర్మెన్ వినయ్‌రెడ్డి, వైస్‌చైర్మెన్ రాములు నాయక్, కోశాధికారి రామ్‌రెడ్డి, రామ్ నరేష్, గాలి రెడ్డి, మాధవ్‌రెడ్డి, రాజేందర్, రవి, శ్రీనివాస్, సురేందర్, విశ్వనాథ్, రమేష్‌గౌడ్, బాలయ్య, మల్లేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బదీలి ఉపాధ్యాయులకు సన్మానం...



మణికొండ, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 11)ః మణికొండ మున్సిపల్ లోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకి, బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకి సన్మాన కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిధిగా మున్సిపల్ చైర్మన్ నరేందర్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దదడంలో ఉపాధ్యాయుల కృషి ఎంతగానో ఉంటుందని అన్నారు. ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉన్నారు అంటే అది మీరు చేసిన కృషేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్ రామక్రిష్ణారెడ్డితో పాటు విద్యార్థులు, తోటి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గోమాత సేవలో కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి



బాలాపూర్, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 11): బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పోరేషన్ 28 డివిజన్‌లో ఏర్పాటు చేసిన వినాయకునికి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి కేఎల్ఆర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు 28 డివిజన్‌లో కాంగ్రెస్ నాయకుడు బండారి అశోక్ ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...యావత్ దేశం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందని అన్నారు. గోశాలలో గోమాతకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ ముఖ్యనాయకులు బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, గుడ్ల శ్రీనివాస్ మహరాజ్,అశోక్, జగన్, మహిళలు,కాలనీవాసులు పాల్గొన్నారు.

# విశ్వరాజా యూత్ ఆద్వర్యంలో అన్నధానం





మణికొండ, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 11)ః వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని విశ్వరాజా యూత్ అసోసియేషన్ ఆద్వర్యంలో గణనాధుడిని ఏర్పాటుచేయగా మణికొండ మున్సిపల్ లక్ష్మీనగర్ ప్రో హెల్త్ మల్టిక్లీనిక్ ఎండి. వీరమళ్ల అజయ్‌గౌడ్ ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కలిసి మెలిసి సంబురంగా జరుపుకునే పండుగలలో వినాయక చవితి ఒకటని అన్నారు. అన్నదానం చేయడంలో ఎంతో తృప్తి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షఫి, సాహిత్, అనురూప్ పాల్గొన్నారు.

## తాండూరులో అంగరంగ వైభవంగా

# వినాయక నిమజ్జనం వేడుకలు

● ఎక్కడ చూసినా పండగ వాతావరణంలో కొనసాగిన నిమజ్జనం వేడుకలు ● వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ పట్నం, ఎమ్మెల్యే బుయ్యని, మాజీ ఎమ్మెల్యే పైలెట్, తదితరులు



నిమజ్జనంకు బయలుదేరిన వినాయకులు

తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11)ః తాండూరు పట్టణంలో బుధవారం నాడు వినాయక నిమజ్జనం వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఐదు రోజుల పాటు వినాయకులను ప్రతిష్టించి,బుధవారం నాడు నిమజ్జనం చేశారు. తాండూరు పట్టణంలోని ప్రధాన ప్రాంతాలతో పాటు మున్సిపాల్టీ లోని ముప్పై ఆరు వార్డులల్లో దాదాపుగా 260 కి పైగా వినాయకులను ప్రతిష్టించారు.చివరి ఐదో రోజైన నిన్న బుధవారం నాడు మధ్యాహ్నం నుంచి వినాయకులను నిమజ్జనం కోసం తరలించడం ప్రారంభించారు. తాండూరు టౌన్ లోని ప్రధాన ప్రాంతమైన భద్రేశ్వర దేవాలయం దగ్గర జరిగిన వేడుకల్లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి,స్థానకి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తోపాటు హిందూ ఉత్సవ కేంద్ర సమితి ప్రతినిధుల తోపాటు వివిధ పార్టీలకు చెందిన నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... తాండూరు టౌన్‌లో వినాయక నిమజ్జనం ను ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని, ఇదే అనవాయితిని మునుముందు కూడా కొనసాగించాలని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని ప్రాంతాలకన్న తాండూరు లో వినాయక నిమజ్జనంకు



వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు.

ఘనంగా జరుపుకోవడం అభినందనీయమని,హిందూ ఉత్సవ సమితికి అన్ని రకాల సహాయసహకారాలు అందిస్తానని ఆయన పేర్కొన్నారు. తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ తాండూరులో ఎంతో వైభవంగా వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవడం సంతోషకారమని ఇక్కడ ప్రతిఒక్కరు ఐక్యమత్యంగా ఉంటూ వేడుకలను జరుపుకుంటారని ఆయన అన్నారు. అనంతరం భద్రేశ్వర్ దేవాలయం ప్రాంతం నుంచి వినాయకులు ఒకటివెంట ఒకటి నిమజ్జనం కోసం తరలించారు. తాండూరు పట్టణ సమీపంలోని కోకట్ గ్రామ సమీపంలో ఉన్న కాగ్నా నదికి నిమజ్జనం కోసం తరలించారు. మధ్యాహ్నం ప్రారంభమైన వినాయకులు అర్ధ రాత్రి వరకు కొనసాగుతూనే ఉన్నాయి.ఎక్కడ చూసినా తాండూరు టౌన్‌లో పండగ వాతావరణం నెలకొంది. వినాయకుల దగ్గరకు వచ్చి ప్రతిఒక్కరు పూజలు నిర్వహించారు. వినాయక నిమజ్జనంకు సంబంధించి వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ తోపాటు స్థానిక డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి,సిఐ లు సంతోష్ కుమార్,అశోక్ లు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేశారు.ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక పోలీసులను రంగంలో దింపారు.ప్రధాన ప్రాంతాలలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పోలీసులు అన్ని చర్యలు తీసుకున్నారు. నిమజ్జనానికి సంబంధించి దాదాపుగా 370 మంది పోలీసులను బందోబస్తుగా వినియోగించుకున్నారు. ఎక్కడ చూసినా పోలీసులే కనిపించారు.కోకట్,కాగ్నా నది తోపాటు మరి కొన్ని ప్రాంతాలలో కూడా తరలించి వినాయకులను నిమజ్జనం చేశారు.అర్ధ రాత్రి తర్వాత కూడా నిమజ్జన కార్యక్రమాలు కొనసాగాయి. ఈ నిమజ్జన వేడుకల్లో తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న,హిందూ ఉత్సవ కేంద్ర సమితి ప్రధాన కార్యదర్శి నర్సింహులు, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి తోపాటు వివిధ పార్టీలకు చెందిన నేతలు రాజు గౌడ్,పురుషోత్తం రావు,ధారసింగ్ తోపాటు వివిధ వార్డులకు చెందిన కౌన్సిలర్లు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపిని

● కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి.

మేడిపల్లి,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 11)ఃఅన్నం పరబ్రహ్మ స్వరూపినిని బోడుప్పల్ కార్పొరేషన్ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఎన్ ఐ ఎన్ కాలనీ రోడ్డు నెంబర్ 4లో శ్రీ గణపతి ఫ్యామిలీ, ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో కొలువుదీరిన గణపతి పూజలో పాల్గోని ప్రత్యేక పూజలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ కాలనీ వాసులు ఐక్యతతో మమేకమై అత్యంత భక్తి శ్రద్దలతో చేసుకునే పండుగ గణపతి నవరాత్రులని అన్నారు.ఈ కార్యక్రమంలో నరేష్ రెడ్డి, ఎం. శ్రీనివాస్, రవివర్మ, జి. శ్రీనివాస్, వీరభద్రం, శంకర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## జిన్‌గుర్తి కేజీబీవీ ఎస్ఓగా ఆశలత



తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 11)ః తాండూరు మండలం అయినెల్లి గ్రామపంచాయతీలో గల కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ ఎస్ఓగా ఆశలత బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నవాబ్‌పేట్ నుండి బదిలీపై తాండూరు మండలం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ (కెజిబివి)కి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణత తీసుకురావడానికి ప్రత్యేక ప్రాణాలికలను తయారు చేస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులను క్రమశిక్షణతో పాటుగా జిల్లాలోని ప్రథమ స్థానంలో నింపేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# అక్రమంగా నిర్మించిన డబ్బాలను తొలగించండి

● 18వ తారీకు లోపు స్వతహాగా తొలగించేందుకు అవకాశం ● లేనియెడల 19వ తారీకు పోలీసు బందోబస్తు మధ్య తొలగిస్తాం ● ఎంపీడీవో డానియల్



అక్రమ నిర్మాణాల ఏర్పాటు వద్ద ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకున్న వైనం.

కోటపల్లి,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 11):కోటపల్లి మండల కేంద్రంలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను ఇచ్చిన గడువులోగా తొలగించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని కోటపల్లి ఎంపీడీవో డానియల్ తెలిపారు. ఈ విషయమై ఆయన విలేకరులతో మాట్లాడుతూ...

కోటపల్లి మండల కేంద్రంలో బస్టాండ్ చుట్టూరా ప్రజలకు ఇబ్బందికరంగా ఉండే విధంగా అక్రమ నిర్మాణాలు ఏర్పాటు చేయడంతో బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సు మల్లేందుకు ఇబ్బందికరంగా మారడంతో పాటు అంబేద్కర్ కు ఆనుకుని మరికొందరు రేకుల షెడ్డులు ఏర్పాటు చేయడం, మరికొందరు నాళాలపై రేకుల షెడ్లు వేయడం పట్ల స్థానికులు పలుమార్లు తమకు ఫిర్యాదు ఇచ్చారని, తాము ఒకటి, రెండుసార్లు అక్రమ నిర్మాణాలు చేసిన వారికి నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. ఇచ్చిన నోటీసులను పట్టించుకోకుండా.. వేసుకున్న అక్రమ నిర్మాణాలను తొలగించకపోవడంతో బుధవారం నాడు మరోసారి చెప్పడం జరిగిందన్నారు. వీరికి చివరిసారిగా గురువారం నోటీసులు అందిస్తామని, 18 వ తారీకు లోపల స్వతహాగా ఎవరు ఏర్పాటు చేసుకున్న రేకుల షెడ్డులు వాళ్లు తిరగించాలని, లేనియెడల 19వ తేదీన పోలీసు బందోబస్తు మధ్యన ఎవరికి సమాచారం ఇవ్వకుండా తొలగించడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు. ఈ విషయాన్ని గమనించి అందరూ సహకరించి స్వతహాగా తొలగించాలని కోరారు.

## మాజీ సర్పంచ్ జాఫర్‌ను పరామర్శించిన మజీ మంత్రి చంద్రశేఖర్



భౌతిక కాయానికి నివాళ్లు అర్పిస్తున్న మాజీ మంత్రి చంద్రశేఖర్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 11)ః వికారాబాద్ మండలం ఎర్రవల్లి గ్రామ మాజీ సర్పంచ్ తెలంగాణ ఉద్యమ కారుడు జఫార్ పెద్దమ్మ మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎ. చంద్రశేఖర్ ఎర్రవల్లి గ్రామానికి చేరుకొని భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# యోగా ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 11):
ఆశారాం బాబు సేవా సమితి శంషాబాద్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. బుధవారం కొడంగల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో యోగా ఆసనాలు వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

మానవ జీవితంలో యోగా, ధ్యానము, ప్రాణాయామం ఎంతో అవసరమని వివరించారు. ప్రతీ రోజు విద్యార్థులు వీటిని ఆచరించడంతో జ్ఞాపకశక్తి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళీధర్, ఉపాధ్యాయులు వెంకటేశ్, ఆనంద్ రావు, ఏసురత్నం, గోపినాథ్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.



యోగాపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## ఘనంగా గణనాథుని నిమజ్జనం

● గంగమ్మ ఒడిలోకి..గౌరీ తనయుడు



యాలాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 11)ః తాండూరు నియోజకవర్గంలో ఘనంగా వినాయక చవితి పండుగను పురస్కరించుకుని పెద్ద ఎత్తున వినాయక విగ్రహాలను జె సాయి కుమార్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం ఐదవ రోజు కావడంతో నిమజ్జనానికి సన్నద్ధమయ్యారు. డప్పులు, మేళ తాళాలు,రంగులు, బాణాసంచా, గణపతి పప్పా మోరియా అంటూ నిమజ్జనానికి పయనమయ్యారు.

## బాలాపూర్ గణేష్‌నికి నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం పూజలు



బాలాపూర్, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 11): నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం బుధవారం బాలాపూర్ గణేష్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ శాలువాతో ఘనంగా సన్మానించి లడ్డూ ప్రసాదం అందించారు. మాజీ వైస్ చైర్మన్ చిగురింత నర్సింహారెడ్డి, కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, ఉత్సవ కమిటీ అధ్యక్షులు నిరంజన్‌రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

## పెద్దగోల్కోండ పంచాయతీగానే కొనసాగాలి కామోనిబాయి లక్ష్మయ్య





శంషాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 11) : శంషాబాద్ మండల పరిధిలోని పెద్దగోల్కోంగ గ్రామాన్ని గ్రేటర్ హైదరాబాద్‌లో విలీనం చేస్తున్నామని వెలువడిన ప్రభూత్వ ప్రకటనను వ్యతిరేకిస్తు పెద్దగోల్కోండ గ్రామ పంచాయతీ ముందు గ్రామ ప్రజలు మాజీ సర్పంచ్ కామోనీబాయి లక్ష్మయ్య ఆద్వర్యంలో పెద్దగోల్కోండ గ్రామ పంచాయతీగానే కొనసాగించాలని నినాదాలు చేస్తు ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా మాజీ సర్పంచ్ లక్ష్మయ్య మాట్లాడుతు... పెద్దగోల్కోండ గ్రామంలో 70 శాతం ప్రజలు వ్యవసాయంపైనే ఆదారపడివున్నారు శంషాబాద్‌కి 5 కిలో మీటర్లదూరంలో వున్నది అందకు ఈగ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేస్తే పేద ప్రజలకు ఇబ్బంది నెలకుంటుందని తక్షణమే ఈ ప్రతిపాదన తెలంగాణ ప్రభూత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ చూపించాలని అన్నారు. పెద్దగోల్కోండని గ్రామ పంచాయతీగానే కొనసాగించలని అన్నారు. అనంతరం రంగారెడ్డి జిల్లా కలెక్టరుని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దగోల్కోండ గ్రామ యువత ప్రజలు పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 11) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని కార్పోరేషన్ కార్యాలయంలో గణనాథున్ని బుధవారం నిమజ్జనం చేశారు. ఈ సంద ర్భంగా బొజ్జ గణపయ్యను పీరంచెరువులో బీజేఎంసీ సిబ్బందితో కలిసి నిమజ్జనంలో పాల్గొన్నారు.

## ఉత్తమ ట్రైనర్ డీఎస్పీ ఆదూరి శ్రీనివాస్‌రావు

గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 11) : రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి తెలంగాణ పోలీసు అకాడమీలో 547 మంది ఎస్సైల పాసింగ్ అవుట్ పరేడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ఆదూరి శ్రీనివాస్‌రావుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఇండోర్ సబ్జెట్స్‌లో ఉత్తమ శిక్షకుడిగా మెడల్, సర్టిఫికేట్, ట్రోఫీలను ప్రధానం చేశారు.

# బాలాపూర్ గణనాథుని పూజలో పట్లోళ్ల కార్తిక్‌రెడ్డి



బాలాపూర్, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 11): బాలాపూర్ గణేష్‌ని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పట్లోళ్ల కార్తిక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గణేష్‌ని చల్లని చూపులు తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని మీరు కావాలని విజయగణపతి అనుగ్రహంతో రాష్ట్ర ప్రజలకు సర్వదా అభయ విజయ లాభ శుభాలు చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కళ్లెం నిరంజన్‌రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణనాధుని ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి

– తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 11) : వినాయక నవరాత్రులు ఉత్సవాల సందర్భంగా గండిపేట్ మండల ఓషన్ పార్కులో ప్రత్యేక పూజల్లో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ఆ గణనాధుని ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముంగి జైపాల్‌రెడ్డి, కే.అశోక్ యాదవ్, నార్సింగి మున్సిపాలిటీ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, వైస్ చైర్మెన్ విజయ్‌బాబు, ఓంప్రకాష్, కౌన్సిలర్ కిరణ్, కౌన్సిలర్ నరేష్, వేణుగౌడ్ ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాంతినగర్ కాలనీలో గణనాధున్ని దర్శించుకున్న బీజేఎంసీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 11) : శాంతినగర్ కాలనీలో నెలకొల్పిన వినాయక మండపం కాలనీవాసులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శాంతినగర్ కాలనీ అధ్యక్షుడు భాస్కర్, కమిటీ సభ్యులు అనంతరాజు, వెంకటేష్, మహేందర్‌రెడ్డి, వెబ్ బాయ్, కుమార్, దేవేందర్, దినేష్, నరసింహ్మారావు, సుధాకర్, శోభారెడ్డి, మహేందర్‌రెడ్డి, గంగన్న, విజయ్‌కుమార్, సుదర్శన్‌గౌడ్, వెంకటేశ్వర్‌రావు, వంశీ, ప్రవీణ్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 11): విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలపై ఉండాలని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం కందుకూరు మండలం లేమూర్‌లో ఏర్పాటు చేసిన వినాయకుని మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పంటలు పండాలని భగవంతుని ఆకాంక్షించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, కోరుపోలు రాణప్రతాప్‌రెడ్డి, ఎండి అఫ్జల్‌బేగ్, డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, మూల హన్మంత్‌రెడ్డి, కంబాల విష్ణువర్ధన్‌రెడ్డి, మంచాల భాస్కర్,అఖిల్, రహీమ్, మూల ఇంద్రారెడ్డి, మధుకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, భావిరెడ్డి, లక్ష్మయ్య, మంచాల దర్శన్,రాములు,దేవేందర్, మౌసయ్య, శంకరయ్య, యారారం భాస్కర్, మహేందర్, పోచయ్య, గుల్వి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంతోషమే రాష్ట్ర సంతోషం పీఏసీఎస్ చైర్మన్ దవనాకర్ గౌడ్



శంషాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 11) : శంషాబాద్ మండల పరిధిలోని చిన్నగోల్కోండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంగం అధ్యక్షులు బొమ్మ డవనాకర్ గౌడ్ ఆద్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. చిన్నగోల్కోండ వ్యవసాయ సహకార సంఘం పరిధిలో 20 లక్షల రూపాల ఋణాలకు సంబందించిన చెక్కులను రైతులకు అందచేశారు. ఈ సహాకార సంఘం పరిధిలోని రైతులు అందరు సంతోషంగా వుంటే తెలంగాణ రాష్ట్రం బాగుంటుందన్నారు. సహకారం సంఘం తరపున రైతులకు ఎప్పుడు అండగా వుంటామని ఆయన ఈసదర్బంగా అన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం సభ్యులు ఏనుగు దేవేందర్ రెడ్డి, మంచర్ల మోహన్ రావ్, ప్రశాంత్ రెడ్డి, విజయలక్ష్మి, రూప, బాల్యానాయక్, సీఈఓ యాదయ్య, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎమ్మార్వోని మర్యాద పూఐర్వకంగా కలిసిన మాజీ ఎంపీపీ జయమ్మశ్రీనివాస్



శంషాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 11) : శంషాబాద్ నూతన ఎమ్మార్వోగా బాధ్యతలు స్వీకరించిన రవీందర్ దత్తుని శంషాబాద్ మాజీ ఎంపీపీ జయమ్మశ్రీనివాస్ మర్యాద పూర్వంకగా నలిసి అభినందనలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబి డైరెక్టర్ బూర్కుంట సతీష్, శంషాబాద్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మోహన్ రావ్, శంకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రాజేందర్, బిక్యానాయక్, రాజు, శశికాంత్, రాములు, జగ్గయ్య, జనార్ధన్, రాజునాయక్, రామునాయక్, గిరి, రమేష్, గౌడ్, మల్లేష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ లడ్డు రూ.1.08 లక్షలకు దక్కించుకున్న యాదిరెడ్డి

చేవెళ్ల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11) వినాయక చవితి పురస్కరించుకుని గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చేవెళ్ల కోర్టు ఆవరణలో ప్రతిష్టించిన విగ్నేశ్వరునికి ఐదు రోజుల పాటు పూజ కార్యక్రమాలు జరిపారు. బుధవారం నిమజ్జనం సందర్భంగా బార్ అసోషియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక లడ్డు వేలంపాటలో అడిషనల్ గవర్నర్ మెంట్ ప్లిడర్ బక్కరెడ్డి యాదిరెడ్డి (చేవెళ్ల బార్ అసోసియేషన్) రూ. 1.08 లక్షలకు దక్కించుకున్నారు. సీనియర్ సివిల్ జడ్జి దశరథ రామయ్య, జూనియర్ సివిల్ జడ్జ కిరణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు నేర్చుకోవడం ద్వారా ఖాతాదారులకు మెరుగైన సేవలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలుగు భాషను నేర్చుకోవడం ద్వారా తెలుగు రాష్ట్రాలలో ఖాతాదారులతో బ్యాంకు వ్యవహారాలు సులభతరమవుతాయని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. తద్వారా బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు దోహదపడుతుందని తెలిపారు. హిందీ ప్రచార సభ హైదరాబాద్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు, ఉద్యోగుల తెలుగు భాషా శిక్షణ కార్యక్రమ ప్రారంభోత్సవ సభను బుధవారం నిర్వహించారు. నగరంలో పని చేస్తున్న హిందీ రాష్ట్రాలకు చెందిన ఉద్యోగులు, అధికారులకు తెలుగు భాషలో ప్రావీణ్యత కోసం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో హిందీ ప్రచారసభ హైదరాబాద్ అధ్యక్షుడు ప్రొఫెసర్ చంద్రదేవ్ భగవంత్ రావ్ కావ్దే, ప్రధాన కార్యదర్శి ఎస్. గైబువల్లి, కన్వీనర్ శృతికాంత్ భారతి, అధ్యాపకుడు నాగేశ్వరరావు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ చంద్రమోహన్ మినోచా, జనరల్ మేనేజర్ గిరీష్ చంద్రజోషి, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వివేకానంద్, జోనల్ చీఫ్ జనరల్ మేనేజర్ జోనల్ కారే భాస్కర్ రావ్, జనరల్ మేనేజర్ అజయ్ కుమార్ తదితరులు హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి తెలుగు భాష గొప్పదనం గురించి వివరించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ.. హిందీ భాషా ప్రాంతాల నుండి నగరానికి వచ్చి యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో ఉద్యోగులుగా పనిచేస్తున్న వారికి, తెలుగు భాష అనర్గళంగా మాట్లాడేందుకు ఈ శిక్షణ కార్యక్రమం విశేషంగా దోహదపడుతుందని ఆకాంక్షించారు. హైదరాబాద్ ప్రచార హిందీ ప్రచారసభ హైదరాబాద్ అధ్యక్షుడు ప్రొఫెసర్ చంద్రదేవ్ భగవంత్ రావు కావ్దే, ప్రధాన కార్యదర్శి ఎస్.గైబువల్లిలు మాట్లాడుతూ... 1935వ సంవత్సరంలో ఆవిర్భవించిన తమ సంస్థ లక్షల మందికి హిందీ భాషతో పాటు ప్రాంతీయ భాషలు నేర్పించిందన్ని గుర్తు చేశారు . అనేక వేల మందిని హిందీ టీచర్లుగా, లెక్టరర్లుగా తీర్చిదిద్ది ఉద్యోగ ఉపాధి అవకాశములు కల్పించిన ఘనత తమ సంస్థకు దక్కుతుందని చెప్పారు . యూనియన్ బ్యాంకు ఇచ్చిన బాధ్యతలను సఫలీకృతం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ బాధ్యతను అప్పగించడం పట్ల బ్యాంక్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. . ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ప్రతినిధులు రవికుమార్, ఎస్.దినేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ గ్రౌండ్ ను చిల్డ్రన్ ప్లేయింగ్ పార్క్‌గా సుందరికరిస్తాం : కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ చౌరస్తా వద్ద ఉన్న ఖాళీ స్థలాన్ని సుందరికరించి పిల్లల ఆటల పార్క్ గా అభివృద్ధి చేయడానికి జిహెచ్ఎంసి అధికారులతో కలిసి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పీజేఆర్ నగర్ లోని ఓపెన్ గ్రౌండ్ ను అభివృద్ధి చేయడానికి ఒక కోటి రూపాయలు నిధులు మంజూరై ఉన్నాయి కాబట్టి వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. అదేవిధంగా పార్కు సుందరికరణలో భాగంగా చుట్టూ ఫీనిసింగ్ వాల్, పిల్లలు ఆడుకోవడానికి పరికరాలు, వాకింగ్ ట్రాక్, పచ్చదనం యోగా చేసుకోవడానికి వీలుగా ఉంటూ కాలనీలోని చిన్నా పెద్దా అందరికి ఉపయోగపడేలా పార్కు సుందరికరణ పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.



కార్యక్రమంలో ఏఈ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సమ్మారెడ్డి, అంజయ్య యాదవ్, శామ్యూల్ పాస్టర్, మహేష్, షకీల్ మున్నా, తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌లో రక్త క్యాన్సర్‌లలో అత్యంత సాధారణం 'లింఫోమా'

**- నాన్ హాడ్జ్కిన్ లింఫోమాలో అత్యంత తీవ్రరూపం డిఫ్యూస్ లార్జ్ బీ-సెల్ లింఫోమా - ఏటా 25 వేల డీఎల్బీసీఎల్ కొత్త కేసులు**

**- ప్రాథమిక చికిత్స తర్వాత కూడా పునరావృతం - యశోద హాస్పిటల్స్ హెమటాలజీ, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ విభాగం హెడ్ డాక్టర్ గణేష్ జైషేత్వార్**



సోమాజిగూడ/మేజర్ న్యూస్:భారత్‌లో రక్త క్యాన్సర్‌లలో అత్యంత సాధారణమైన లింఫోమా కేసులు స్థిరంగా పెరుగుతున్నాయని, ఆధునిక చికిత్సా మార్గాలు చాలా అవసరమని యశోద హాస్పిటల్స్‌లో హెమటాలజీ, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ విభాగం హెడ్ డాక్టర్ గణేష్ జైషేత్వార్ తెలిపారు. వరల్డ్ లింఫోమా డేను పురస్కరించుకొని హైదరాబాద్‌లోని గ్రీన్ పార్క్ హోటల్లో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాన్ హాడ్కిన్ లింఫోమా (ఎన్హెచ్ఎల్) అత్యంత తీవ్రరూపం డిఫ్యూజ్ లార్జ్ బి–సెల్ లింఫోమా (డీఎల్బీసీఎల్) ఒక్కటే దేశంలో ఏటా దాదాపు 25 వేల కొత్త కేసులకు కారణమవుతుందని చెప్పారు. ప్రాథమిక చికిత్స తర్వాత కూడా 40 శాతం మంది డీఎల్బీసీఎల్ రోగులలో వ్యాధి మళ్లీ పునరావృతం అవుతుందన్నారు. అయితే, ఈ ఇరవై ఏళ్లలో డీఎల్బీసీఎల్ ఫస్ట్ లైన్ చికిత్స మళ్లీ అందుబాటులోకి వచ్చిందన్నారు. దీనిని ఎఫ్డీఏ ఆమోదించిందన్నారు. దీంతో కొత్త ఆశలు చిగురిస్తున్నాయన్నారు. ఈ ముందడుగు డీఎల్బీసీఎల్ నివారణలో కీలక మైలురాయిగా నిలుస్తుందన్నారు. రోగులకు అత్యాధునిక చికిత్సను అందిస్తూ మెరుగైన ఫలితాలకు అవకాశం కల్పిస్తుందన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన తక్కువగా ఉందన్నారు. ముందుగా గుర్తించడం, లక్షణాలు, ప్రాముఖ్యతపై ప్రజలకు జ్ఞానాన్ని పెంచడం చాలా అవసరమన్నారు. పోలాటుజుమాబ్ వంటి అధునాతన చికిత్సతో సకాలంలో చికిత్స చేయవచ్చన్నారు. ఇది భారతదేశంలో అందుబాటులో ఉన్న యాంటీబాడీ డ్రగ్ కంజుగేట్ పొలాటుజుమాబ్ వంటి వాటితో సహా చికిత్సలో సాధించిన పురోగతిని వివరిస్తుందని తెలిపారు. రోగి కోలుకోవడానికి అవసరమైన అత్యాధునిక చికిత్సలు ఉన్నాయన్నారు. డీఎల్బీసీఎల్ రక్త క్యాన్సర్‌కు చికిత్స చేయవచ్చని, నయం చేయవచ్చని తెలిపారు. అయితే, మరణాలు వ్యాధి మళ్లీ వచ్చే (రిలాప్స్/రిఫ్రాక్టరీ) రోగులలో ఉంటాయన్నారు. భారత్‌లో డీఎల్బీసీఎల్ రోగులు 30 నుంచి 40 శాతం మంది ఐదేళ్లపాటు జీవించలేరన్నారు. ఇది ప్రపంచ సగటుతో పోలిస్తే చాలా దారుణంగా ఉందన్నారు. రెండు దశాబ్దాలుగా గతంలో చికిత్స చేయని రోగుల ఫలితాలను మెరుగుపరచడంలో పరిమిత పురోగతి సాధించబడిందన్నారు. చాలా మంది రోగులు ప్రాథమిక చికిత్సకు ప్రతిస్పందిస్తున్నారన్నారు. పది మందిలో నలుగురు ప్రాథమిక చికిత్సకు ప్రతిస్పందించడం లేదన్నారు. ప్రారంభ చికిత్స తర్వాత రెండు సంవత్సరాలలోపు తిరిగి రావడం లేదన్నారు. రెండు దశాబ్దాలలో ఫస్ట్ టైమ్ డీఎల్బీసీఎల్ చికిత్సలో కొత్త ఔషధం పొలాటుజుమాబ్ అన్నారు. ఈ కొత్త ఔషధం పోలటుజూమాబ్‌ను కీమోతెరపీతో కలిపి ఉపయోగిస్తున్నారని చెప్పారు. ఇది డీఎల్బీసీఎల్ చికిత్సకు ఎఫ్‌డీఏ ఆమోదం పొందిన మొదటి ఔషధం అన్నారు. డీఎల్బీసీఎల్ ఇది ఎన్హెచ్ఎల్ అత్యంత సాధారణ రూపమన్నారు. చికిత్సకు కష్టమైన వ్యాధి అన్నారు. పోలటుజూమాబ్ ఒక కొత్త తరగతి యాంటీ – సీడీ79బీ యాంటీబాడీ ఔషధం కాంబినేషన్ (ఏడీసీ) అని పేర్కొన్నారు. ఈ ఔషధం ట్రయల్ డేటా నుంచి డేటా మాబ్థేరా/రితుక్సన్ ప్లస్ సైక్లోఫాస్ఫామైడ్, డోక్సోరోబిసిన్, విన్‌క్రిస్టీన్, ప్రిడ్నిసోన్ (ఆర్–) అన్నారు. ఈ వ్యాధి పురోగతి, పునఃస్థితి, మరణ ప్రమాదంలో 27 శాతం తగ్గింపును సూచిస్తుందని తెలిపారు. 2002లో కీమోథెరపీని స్వీకరించినప్పటి నుంచి డీఎల్బీసీఎల్ కోసం మెరుగైన క్లినికల్ ఫలితాలను ప్రదర్శించడంలో సుమారు 11 క్లినికల్ ట్రయల్స్ విఫలమయ్యాయని తెలిపారు. పొలాటుజుమాబ్ విజయం ఒక గొప్ప పురోగతి అన్నారు. ప్రపంచవ్యాప్తంగా 23 వేల మంది రోగులు మొదటిగా చికిత్స పొందారన్నారు. ఈ ఔషధం ఇప్పుడు 90 పైగా దేశాలలో ఆమోదించబడిందన్నారు. ఆంకాలజీలో నేషనల్ కాంప్రహెన్సివ్ క్యాన్సర్ నెట్‌వర్క్ (ఎన్సీసీఎన్) క్లినికల్ ప్రాక్టీస్ గైడ్‌లైన్స్ క్రింద డీఎల్బీసీఎల్ చికిత్స మొదటి శ్రేణి చికిత్సకు కీమోథెరపీతో కలిపి పొలాటుజుమాబ్ ఇప్పుడు ఒక ప్రాధాన్యమైన నియమావళి అన్నారు.ఈ సందర్భంగా బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్, బీఎంటీ వైద్యుడు డాక్టర్ పవన్ కుమార్ బీ మాట్లాడుతూ పోలాటుజుమాబ్ వంటి కొత్త చికిత్సలు వ్యాధిని మరింత లక్ష్యంగా చేసుకోవడానికి ప్రత్యేకంగా రూపొందించబడ్డాయని తెలిపారు. కొత్తగా రోగ నిర్ధారణ చేయబడిన రోగులకు, అధికంగా ప్రమాదంలో ఉన్న వారికి కూడా ముందుగానే అందించాలన్నారు. ఈ చికిత్సలు మనుగడ రేటును, మొత్తం ఫలితాలను గణనీయంగా మెరుగుపరుస్తాయని తెలిపారు.

# గడ్డ మల్లయ్య గూడ గ్రామపంచాయతీ నిధులు ఇవ్వండి

**- గ్రామ అభివృద్ధికి సహకరించండి - ఎమ్మెల్యే రంగారెడ్డిని కోరిన మాజీ సర్పంచ్ అచ్చన్న జంగయ్య**



యాచారం మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 11): మండల పరిధిలో గడ్డ మల్లయ్య గూడ గ్రామపంచాయతీలో డ్రైనేజీ నిర్మాణ పనుల కోసం నిధులు ఇవ్వాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి ని మాజీ సర్పంచ్ అచ్చన్న జంగయ్య ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే నివాసములో మర్యాదపూర్వకంగా గ్రామస్తులతో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. డ్రైనేజీ పనుల కోసం నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసమే ప్రజాపాలన ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ యారా వెంకటేష్ పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనం పేరిట చట్టాన్ని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు : సీఐ పవన్ కుమార్ రెడ్డి



మొయినాబాద్ మేజర్ న్యూస్ : గణేష్ నవరాత్రులు జరుపుకొని నిమజ్జనం నిర్వహిస్తున్న సందర్భంగా ఎవరైనా డీజే సౌండ్ పెట్టి శోభయాత్ర నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ పవన్ కుమార్ రెడ్డి అన్నారు మండలంలోని కొన్ని గ్రామాల్లో ఇదివరకే వినాయక నిమజ్జనం జరుపుకుంటూ పోలీసుల అనుమతి లేకుండా శోభయాత్రలో డిజె సౌండ్ లో నిర్వహించిన వారిని మండల తాసిల్దార్ ముందు బైండ్ ఓవర్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నిమజ్జనంలో శోబయాత్రలో ఎవరు డీజే సౌండ్లు వాడొద్దని హైకోర్టు ఉత్తర్వులు ఉన్నాయని వాటిని ఎవరు ఉలన్చిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# గణనాథునికి ఘనమైన పూజలు



హైదరాబాద్, మేజర్ న్యూస్: మెహదీపట్నం గుడిమల్కాపూర్ ప్రాంతంలోని హీరా నగర్‌లో శ్రీ వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద గణనాథునికి ఘనమైన పూజలు చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రతినిత్యం ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం రాత్రి వేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు హాజరై గణనాథుని కృపకు పాత్రులవుతున్నారు. హీరానగర్ సభ్యులు, బి. రవీందర్ యాదవ్, ఎం శ్రీశైలం, ఎం. సూర్యనారాయణ, బి. ఆదినారాయణ, ఎం నారాయణ, ఆరు. రాజ్ పాల్ గుణ, జి. మణి, డి. సుందర్, జి. ధర్మారావు, డి శివ, ఎం. గోపాల్, ఎం. శివ తదితరులు పాల్గొన్నారు.

# పశువైద్యశాలలో సిబ్బంది కొరతతో

# ఇబ్బంది పడుతున్న అన్నదాతలు

● ఉన్నత అధికారుల పర్యవేక్షణ లేక పశుల దవఖానలో ఇష్టరాజ్యాంగ విధులు ● పశు వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతో మృత్యువాత పడుతున్న పశువులు ● పశు వైద్యశాలలో సిబ్బంది లేకగోపాల మిత్రులతో నెట్టుకొస్తున్న పశువైద్యం

కుల్కచర్ల,మేజర్ న్యూస్ (సెప్టెంబర్11): వర్షా కాలంలో వ్యాధులు ప్రబలే సమయంలో పశు వైద్యశాల సిబ్బంది నిర్లక్ష్యంతో అనేక పశువులు మృతి చెందుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. పశువైద్యశాలలో సిబ్బంది కొరతతో ఇబ్బంది పడుతున్న అన్నదాతల అవస్థల గురించి ఎవరు పట్టించుకోవడంలేదని వారు రోదిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేక పశుల దవఖానలో అధికారులు,సిబ్బంది ఇష్టారాజ్యాంగా విధులు నిర్వహిస్తు న్నారని రైతులు ఆరోపిస్తున్నారు. మూగజీవాలకు వైద్యం అందక మృత్యువాత పడుతున్నగాని పశువైద్యశాల సిబ్బంది నిర్లక్ష్యం వీడడం లేదని, వ్యాధుల బారినపడి పశువులు మృతిచెందుతున్నగాని పశు వైద్య శాల సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మాట్లాడలేని మూగజీవాలు అనారోగ్యంతో మృతి చెందుతున్న పశువులకు వైద్యం చేయడానికి రావడంలేదని మండలంలోని రైతులు పశువైద్యశాల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పశు వైద్యశాలకి వైద్యంకోసం పశువును తీసుకుని వెళ్తే పశువైద్యశాల ముందు గంటల తరబడి నిరీక్షణ చేయవలసివస్తుందని రైతులు పేర్కొంటున్నారు. ఇది ఏంటని ప్రశ్నించిన రైతులతో సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నారు. ఎప్పుడొచ్చిన పశువైద్యశాలలో సిబ్బంది లేకుంటారు. పశువులకు వైద్యం ఎలాచేస్తారని రైతులు ప్రశ్నిస్తే పశువైద్యశాలలో సిబ్బంది కొరత ఉన్న కారణంగానే సరైన సమయంలో వైద్యం అందించలేక పోతున్నామని వారు పేర్కొంటున్నారు. పశు వైద్యశాలలో ఉన్న సిబ్బంది ఎక్కడకువెళ్తారో ఎప్పుడువస్తారో తెలియని పరిస్థితినెలకొంది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడంతో వైద్యశాల సిబ్బంది ఇష్టారాజ్యంగా ఆడింది ఆటగా పడింది పాటగా విధులు నిర్వహిస్తున్నారని రైతులు, అన్నదాతలు ఆరోపిస్తున్నారు. వ్యాధుల సీజన్‌లో మూగజీవాలకు వైద్యం అందేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మండలంలోని రైతులు కోరుతున్నారు.


సమయపాలన పాటించని పశువుల వైద్యుడు.


పశువైద్యశాలలో కనిపించని పశు వైద్యశాల సిబ్బంది.

## మాజీ డిప్యూటీ స్పీకర్ కొప్పుల హరీశ్వర్ రెడ్డి ప్రథమ వర్ధంతిలో పాల్గొన్న మాజీ మంత్రులు


నివాళ్ళు అర్పిస్తున్న మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి.

పరిగి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 11)ః పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి తండ్రి , ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డిప్యూటీ స్పీకర్ కొప్పుల హరీశ్వర్ రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమం బుధవారం పట్టణంలోని ఎస్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ స్పీకర్ మధుసూదనా చారి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మెతుకు ఆనంద్, మాజీ ఎమ్మెల్యేలు రోహిత్ రెడ్డి, గువ్వల బాల్ రాజ్, పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎంపి రంజిత్ రెడ్డి, వివిధ మండలాల మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ సర్పంచులు, ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని హరీశ్వర్ రెడ్డికి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన అభివృద్ధి, సేవలను గుర్తు చేసుకున్నారు.


నివాళ్లు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి కుటుంబ సభ్యులు.

## అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

### కలెక్టర్ శశాంక


పిల్లలతో మాట్లాడుతూన్న కలెక్టర్ శశాంక

మహేశ్వరం,మేజర్‌న్యూస్(సెప్టెంబరు 11): అంగన్‌వాడి కేంద్రంలోని పిల్లలకు, గర్భిణీలకు, బాలితంలకు ఆరోగ్యలక్ష్మి ద్వారా సంపూర్ణ భోజనం అందించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. బుధవారం తుక్కుగూడ మున్సిపాలిటీలోని అంగన్‌వాడి కేంద్రం 1,3లను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పిల్లల ఎదుగుదలకు అవసరమైన ప్రీ స్కూల్ కార్యక్రమాలు నేర్పించాలని తెలిపారు.కొత్తగా వచ్చి ప్రీ స్కూల్ కిట్స్,యూనిఫామ్స్‌ను పరిశీలించారు.అంగన్వాడి కేంద్రాల్లో కలరులు, బాతురూంలు, త్రాగునీరు నిర్మాణాలను త్వరాగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.పిల్లలతో పాటలు పాడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి పద్మజరామణ, తహాశీల్దార్ సైదులు, సిడిపివో శాంతిశ్రీ, మున్సిపల్ కమీషనర్ వెంకటరాం తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుని ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

● చేవేళ్ల ఎంపి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి


వినాయకుని పూజలు అందుకున్న ఎంపీ కొండా

బాలాపూర్, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 11): విగ్నేశ్వరుని ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని చేవేళ్ళ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం బడంగ్‌పేట్ మున్సిపాలిటీ కార్పోరేషన్ బాలాపూర్ ఉత్సవకమిటీ ఏర్పాటు చేసిన బాడా గణేష్‌ను దర్శించికుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రంపచ ప్రఖ్యాత గాంచిన బాలాపూర్ గణనాథుని దర్శించుకోవడం చాల ఆదృష్టంగా భావిస్తున్నారని తెలిపారు. అయోధ్య నమూనాతో తయారు చేసిన విశిష్ట మండపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటుదని ఆనందం వ్యక్తం చేశారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు కళ్ళెం నిరంజన్‌రెడ్డి, సభ్యులు శాలువాతో సన్మానించి లడ్డూ ప్రసాదం అందించారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొలను శంకర్‌రెడ్డి, బీఎంసీ కార్పోరేషన్ బీజేపీ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, కార్పోరేటర్లు, నాయకులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఉష, సమితి సభ్యులు పాల్గొన్నారు.

## మణికొండ కౌన్సిల్ సమావేశం



మణికొండ, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 11)ః మణికొండ మున్సిపల్‌లోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ ఆద్వర్యంలో కౌన్సిలర్స్‌తో కలిసి అత్యవసర సమావేశం నిర్వహించారు. మున్సిపల్ వివిధ వార్డులలో ఎలక్ట్రికల్ వర్క్‌ల కోసం 25లక్షలు, నూతన మున్సిపల్ భవన మిగులు పనుల గురించి 500లక్షలు, వట్టి నాగుల పల్లి డంపింగ్ యార్డులో కంపోస్టు షెడ్ మరియు అభివృద్ధి పనులకు 100లక్షలు, వివిధ ఉత్సవాల కోసం 35లక్షలు, వాటర్ వర్క్స్ పనుల నిర్వహణ కోరకు 100లక్షలు కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా అత్యవసర సమావేశంలో 7వ వార్డు కౌన్సిలర్ పద్మారావు, 8వ వార్డు కౌన్సిలర్ నవీన్ కుమార్ వ్యతిరేఖించారు. ముఖ్యంగా కొత్త మున్సిపల్ కార్యాలయ నిర్మాణం కోసం ఇప్పటికే 8కోట్లు ఖర్చు అయిన, అదనంగా 5 కోట్లు మున్సిపల్ జనరల్ ఫండ్స్ నుండి కేటాయించేందుకు చర్చ జరుగుతుందని, ఇది ప్రజా ధనాన్ని వృధా చేసే చర్యగా భావించబడుతుందని అయదెరా తీర్మానానికి ఓటు వేయలేదని తెలిపారు.

## తాగి వచ్చి పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన వ్యక్తికి రెండు రోజులు జైలు శిక్ష

### ఎస్సై స్రవంతి

కోటపల్లి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 11): గత వారం రోజుల క్రితం తప్ప తాగి పోలీస్ స్టేషన్ లోకి వచ్చి పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన వ్యక్తికి రెండు రోజుల పాటు జైలు శిక్ష విధించడం జరిగిందని ఎస్సై స్రవంతి తెలిపారు. ఇందు కు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... కోటపల్లి మండలం కంకణాలపల్లి గ్రామానికి చెందిన కావలి రాజు అనే వ్యక్తి గత వారం రోజుల క్రితం కంకణాలపల్లి గ్రామంలో ఓ కుక్క చనిపోయిన విషయమై అదే గ్రామానికి చెందిన కొందరితో గొడవకు దిగి తాగిన మైకంలో ఫిర్యాదు చేసేందు కు కోటపల్లి పోలీస్ స్టేషన్‌కు వచ్చాడు. ఫిర్యాదు చేసి వెళ్లవ లసిన ఆ వ్యక్తి తాగిన మైకంలో పోలీస్ స్టేషన్కు వచ్చి పురు గుల మందు తాగి చనిపోతానని పోలీసులను భయపెడుతూ దురుసుగా ప్రవర్తించాడు. తాగిన వ్యక్తి దురుసుగా ప్రవర్తిం చిన పోలీసు లు సమయమనం పాటించి నచ్చుజెప్పేందుకు ప్రయత్నం చేసిన వినకుండా మరింత హల్చల్ చేశాడు. అట్టి వ్యక్తిని పట్టుకొని నేడు కోర్టులో హాజరు పరచగా దురుసుగా ప్రవర్తి ంచిన వ్యక్తికి రెండు రోజుల జైలు వెయ్యి రూపాయలు జరి మానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగిందని పోలీసులు తెలిపారు.



సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఇబ్రహీంపట్నం, చాదరిగూడ,
ఆదిభట్ల, మంచాల,
ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించవలసిన నెంబర్
9000116345
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072